ChimataMusic.com
Patha Patala Parnasala

# తరం తరం నిరంతరం.. ఈ అందం.. ఓహ్హో ఆనందం

చిత్రం: పాండురంగ మహత్యం (1957)

పాడినవారు: ఘంటసాల

సంగీతం: టి.వి. రాజు

గీత రచయిత: సముద్రాల రామానుజాచార్య జూ.

---

పల్లవి:

అ హ్హా హా.. అ హ్హా హా.. ఒహ్హో హో హో.. ఓ హో హో

తరం తరం నిరంతరం.. ఈ అందం.. ఓహ్హో ఆనందం.. అందం ఆనందం

తరం తరం నిరంతరం.. ఈ అందం.. ఓహ్హో ఆనందం.. అందం ఆనందం

ఆనందలీలే గోవింద రూపం.. ఈ మాట అంటే పెద్దలకు కోపం

ChimataMusic.com
Patha Patala Parnasala

తరం తరం నిరంతరం.. ఈ అందం.. ఓహ్హో ఆనందం.. అందం ఆనందం

చరణం 1:

మోజులే రేపు చిరునవ్వు చిందులు

జాజిచెక్కిళ్ళ సోయగాల విందులు

ఓ ఓ ఓ.. మోజులే రేపు చిరునవ్వు చిందులు

జాజిచెక్కిళ్ళ సోయగాల విందులు

వరద పొంగేనులే.. వయసు సింగారము

అనుభవించీ.. సుఖించీ.. తరించరా

హేయ్.. తరం తరం నిరంతరం.. ఈ అందం.. ఓహ్హో ఆనందం.. అందం ఆనందం

చరణం 2:

మోహమూరించు పరువాల గోలకు
ముతక తెరచాటు అలవాటు లేలనే

మోహమూరించు పరువాల గోలకు
ముతక తెరచాటు అలవాటు లేలనే

నేడు వెనకాడినా.. రేపు ఒనగూడునా
అనుభవించీ.. సుఖించీ.. తరించరా

ఓయ్.. తరం తరం నిరంతరం.. ఈ అందం.. ఓహ్హో ఆనందం.. అందం ఆనందం
ఆనందలీలే గోవింద రూపం.. ఈ మాట అంటే పెద్దలకు కోపం

తరం తరం నిరంతరం.. ఈ అందం.. ఓహ్హో ఆనందం.. అందం ఆనందం
అ హ్హా హా.. అ హ్హా హా.. ఒ హ్హో హో హో.. ఓ హో హో

ChimataMusic.com
Patha Patala Parnasala